కథ

అపురూప అవార్డు - 2025

# అల్లూరి గౌరీలక్ష్మి



కథా, నవలా రచయిత్రి, కవయిత్రి, ఫెయిర్ కాలమిస్టు, రాజకీయ వ్యంగ్య వ్యాసరచయిత్రి అల్లూరి గౌరీలక్ష్మి గారు కోనసీమ జిల్లాలో సముద్రతీరాన గల అంతర్వేది పాలెంలో వ్యవసాయదారుల కుటుంబానికి చెందిన అల్లూరి లక్ష్మీపతిరాజు, నరసమ్మ దంపతులకు జన్మించారు.

ఆమె అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ నుంచి ఎం.ఏ. (పొలిటికల్ సైన్స్), బ్యాచిలర్ ఆఫ్ పబ్లిక్ రిలేషన్స్ BPR డిగ్రీ అందుకున్నారు. వివాహానంతరం వీరి జీవన సహచరులు శ్రీ పెన్మెత్స సుబ్రమణ్య గోపాలరాజుగారి సెక్రటేరియట్‌లో ఉద్యోగం రీత్యా ఆమె హైదరాబాద్‌లోనే స్థిరపడ్డారు.

ఓ మూడు సంవత్సరాల పాటు వివిధ డిపార్ట్ మెంట్స్‌లో 33 సంవత్సరాలపాటు పనిచేసి, చివరకు పబ్లిక్ రిలేషన్స్ జనరల్ మేనేజర్‌గా పదవీవిరమణ చేసారు!

డిగ్రీ పాసైన కొత్తలో, ఒక రచయిత రాసిన 'ఆడది' అనే కథ ఈమె చదవడం తటస్థించింది. నిస్సహాయురాలైన ఒక స్త్రీ యొక్క అశక్తతని పరిహసిస్తూ 'పాపం ఎంతైనా ఆడది!' అని ముగుస్తుంది ఆ కథ. ఆ కథ చదివిన గౌరీ



ఆం.ప్ర. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి నుండి శ్రీ విలంబి ఉగాది పురస్కారం అందుకుంటూ...

అప్పటికప్పుడు ఆ కథకి రిటార్ట్‌గా 'పాపం ఎంతైనా మగాడు!' అని ముగిసేట్టుగా 'మగాడు' అనే కథ రాసి విజయ మాసపత్రికకు పంపడం, అది వెంటనే ప్రచురింపబడటం జరిగింది.

ఆమె సాహిత్యమంతా వివిధ వాదాల జోలికి పోకుండా మానవతావాదమే ప్రాతిపదికగా సాగడం విశేషం. ఉభయ తెలుగు రాష్ట్రాల విభజన సమయంలో రెండు ప్రాంతాల్లోని ప్రజల మనోభావాల్ని నొప్పించకుండా సామరస్య వాతావరణం కోసం, ఆమె 'సత్యం, పరిష్కారం, దృశ్యం, కొత్తమట్టి' వంటి నాలుగు కథలు రాసారు.

ఆమె రాసిన 'అమ్మకో అబద్ధం' కథకు 'జాగృతి వార పత్రిక' వారి దీపావళి పోటీలో ప్రథమ బహుమతి, 'స్నేహ సౌరభం' కథకు ఆంధ్రప్రభ కథల పోటీలో బహుమతి, 'గమ్యం దిశగా...' కథకి ఆంధ్రభూమిలో, 'లోపల స్వరం' కథకు జాగృతిలో, 'ఆత్మజ్యోతి'కి 'మల్లెతీగ' మాసపత్రికలో వివిధ బహుమతులు లభించాయి. ఆంధ్రప్రభలో ప్రచురింపబడిన 'స్టేటస్ సింబల్' కథని శ్రీరమణగారు ఎంతో మెచ్చుకున్నారు.

'మెమరీ కార్డ్' అనే కథను ఎల్బీ శ్రీరామ్‌గారు టెలి ఫిల్మ్‌గా తీయడం జరిగింది. మరికొన్ని టెలిఫిలిమ్స్‌కి ఆమె మాటలు రాసారు.

రచన పత్రిక నుండి 'సభాపర్వం' కథకు ఈ రచయిత్రి కథాపీఠం పురస్కారం అందుకున్నారు.



అల్లూరి గౌరీలక్ష్మి రాసిన నవల ఆవిష్కరణ సందర్భంలో...



అల్లూరి గౌరీలక్ష్మిగారి పుస్తకావిష్కరణ సందర్భంగా సినారెచే సన్మానం



తెలుగు యూనివర్సిటీచే కీర్తి పురస్కారం



జాగృతి వరపత్రిక ప్రథమ బహుమతి అందుకుంటూ...



కోనిరెడ్డి ఫౌండేషన్ వారిచే జాతీయ పురస్కారం



మాదిరెడ్డి సులోచనా వారినుండి జాతీయ పురస్కారం

ఈమె రాసిన అనేక కథలు, నాటికలు, ప్రసంగవ్యాసాలు ఆకాశవాణిలో ప్రసారం అయ్యాయి. కొన్ని కథలు తమిళంలోకి, మరికొన్ని కన్నడంలోకీ అనువదింపబడ్డాయి.

అల్లూరి గౌరీ లక్ష్మిగారు రాసిన నూట పాతిక కథలు ఆంధ్రప్రభ, ఆంధ్రజ్యోతి, వార్త, ఉదయం, మయూరి, పల్లకి, తేజ, మహిళా ప్రభంజనం, మహిళా విజయం, విపుల,స్వాతి, నవ్య వంటి పత్రికల్లోనూ, సంచిక డాట్ కామ్, గో తెలుగు డాట్ కామ్, కౌముది డాట్ నెట్, విహంగలాంటి వెబ్ పత్రికల్లోనూ ప్రచురితమయ్యాయి.

ఈమె కథల్లో చాలా వరకు ఏదో ఒక సందేశం అంతర్లీనంగా వుంటుంది. ఇందులో కొన్ని అచ్చంగా హాస్య కథలు మరి కొన్ని రాజకీయచమత్కార కథలు కూడా వున్నాయి.

ఈమె కథావస్తువులు ఎంతో సహజంగా, సమకాలీన సమస్యలకి సూచనలుగా ప్రాక్టికల్‌గా ఉంటాయనీ, ఆమె 'సహజ రచయిత్రి' అనీ అంటారు ఆమె కథలు చదివిన పాఠకులు.

**కవితలు :** సాహిత్య అకాడమీ వారి ఆహ్వానంపై హైదరాబాదులో జరిగిన కవితా పఠనం కార్యక్రమంలో ఆమె తన కవితలను చదివారు.

కార్పొరేట్ హాస్పిటల్స్ ఏ విధంగా ఉన్నాయో చెప్పిన 'భయారణ్యం' కవితకు ఆంధ్రప్రభ పోటీలో ప్రథమ బహుమతి, మయూరి పత్రిక వారి హీరో హోండా కవితల పోటీలో 'ఊహాచిత్రం' కవితకు ద్వితీయ బహుమతి లభించాయి.

'చౌరస్తాలో చెల్లాయ్' కవిత, 'నీకు నీవే రక్ష' వంటి కవితలను ఎందరో పెద్దల ప్రశంసించారు

ప్రస్తుతం మీడియా స్వతంత్రతను కోల్పోయి ఎటువంటి స్థితిలో ఉందో చెప్పిన 'మీడియా చింతన' కవితను చాలామంది కొనియాడారు.

**వ్యాసాలు :**

ఈనాడు, జ్యోతి, ఆంధ్రప్రభ, ఆంధ్రభూమి వంటి ప్రముఖ దినపత్రికలలో కె.యన్.వై. పతంజలి, శ్రీ రమణగార్ల స్ఫూర్తితో ఆమె రాసిన రాజకీయ వ్యంగ్య వ్యాసాలు ప్రచురించబడ్డాయి. 'అడుగెయ్ నిబ్బరంగా!' పేర ఆమె రాసిన సుదీర్ఘవ్యాసం 'నెచ్చెలి' పత్రికలో వచ్చింది.

**కాలమ్స్ :**

అల్లూరి గౌరీలక్ష్మి గారు మొత్తం 100 కాలమ్స్ రాసారు. ఎప్పటికప్పుడు మారుతున్న సామాజిక పరిణామాలకు ప్రతిబింబాలుగా (కరోనా, రాజకీయాలు etc) సంచిక డాట్ కామ్‌లో 'రంగుల హేల' పేరుతో రాసిన 55 కాలమ్స్ 55 నెలల పాటు ప్రచురించబడ్డాయి.


విజేత దినపత్రికలో 'ఊహల పల్లకీ' పేరుతో ఆరు నెలలపాటు వారం వారం కాలమ్స్ రాసారు.

33 సంవత్సరాలుగా సాహితీ సృజన చేస్తున్న అల్లూరి గౌరీలక్ష్మిగారు ఇప్పటివరకు 13 పుస్తకాలు వెలువరించారు.


మనోచిత్రం, వసంత కోకిల, కొత్తచూపు, అమ్మకో



విశాలాక్షి మాసపత్రిక ప్రతిభా పురస్కారం అందుకుంటూ...




అల్లూరి గౌరీలక్ష్మిగారి విరచిత గ్రంథాలు...





.......................................................................


ఆంధ్రప్రభ కవిత మల్లెమాలచే బహుమతి


గిడుగు జాతీయ పురస్కారం అందుకుంటూ...


ఆరిగపూడి పూర్ణచంద్రరావు జాతీయ పురస్కారం అందుకుంటూ...

అబద్ధం పేర నాలుగు కథా సంపుటాలను వెలువరించారు.

అనుకోని అతిథి, అంతర్గానం, ఎదలోపలి ఎద, మలిసంజ కెంజాయ పేర నాలుగు నవలలనీ, నిలువుటద్దం, నీరెండ దీపాలు, ప్రవాహోత్సవం పేర మూడు కవితాసంపుటాలనూ, భావవల్లరి, కలర్‌ఫుల్ కదంబం పేర రెండు కాలమ్స్ సంపుటాలనూ వెలువరించారు.

### అందుకున్న పురస్కారాలు:

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారి నుండి 'శ్రీ విళంబి ఉగాది పురస్కారం', పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ నుండి 'కీర్తి పురస్కారం', లేఖిని సంస్థ నుండి 'లేఖిని పురస్కారం', విశాలాక్షి మాసపత్రిక వారి 'ప్రతిభా పురస్కారం', మల్లెతీగ మాసపత్రిక వారి 'సాహితీ సేవా పురస్కారం', వంశీ ఇంటర్నేషనల్ మరియు లేఖిని సంయుక్తంగా అందించిన మాదిరెడ్డి సులోచన జాతీయ పురస్కారం, మలిసంజ కెంజాయ' నవలకు గిడుగు రామమూర్తి ఫౌండేషన్ వారి జాతీయ పురస్కారం, 'ప్రవాహోత్సవం' కవితాసంపుటికి ఆరిగపూడి పూర్ణ చంద్రరావు ఫౌండేషన్ హైద్రాబాద్ వారి జాతీయ పురస్కారం, కొమ్మిరెడ్డి ఫౌండేషన్ చదువుల సాహిత్య కళావేదిక ప్రొద్దుటూరు వారి జాతీయ పురస్కారం అందుకున్నారామె!

సాహిత్యంలోని అన్ని ప్రక్రియల్లోనూ తన సత్తా చాటి, కథాప్రక్రియలో విశేషంగా కృషిచేసిన అల్లూరి గౌరీలక్ష్మి గారు నేడు 'కథ' ప్రక్రియలో అపురూప అవార్డు అందు కుంటున్న తరుణాన... శుభాకాంక్షలతో...

**- అరుణ దూళిపాళ**

రచన

అరుణ దూళిపాళ



ప్రముఖ పారిశ్రామికవేత్త శ్రీ ఎన్.కిషన్‌రెడ్డి - శ్రీమతి యన్.విజయ దంపతుల
పేర వారి పిల్లలు నెలకొల్పిన
**అపురూప అవార్డు**


ఎన్. వినీల్‌రెడ్డి
కొడుకు


వినీత
కూతురు

పరిచయకర్త


సుజాత